FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

@netifocusnews @focustv www.netifocusnews.com

TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ || తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక || శుక్రవారం 12, ఏప్రిల్ 2024 || పేజీలు: 04

## దేశవ్యాప్తంగా ఘనంగా ఈద్ వేడుకలు

- ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు
- హైదరాబాద్ మీరాలం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు





**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్11:**

**పవిత్ర రంజాన్ పర్వదినాన్ని దేశవ్యాప్తంగా** ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఢిల్లీ, హైదరాబాద్, తమిళనాడు, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, గుజరాత్ సహా పలు రాష్ట్రాల్లో ఉదయం నుంచే రంజాన్ సందడి కనిపించింది. ముస్లిం సోదరులు ఉదయం నుంచి ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. చిన్నా పెద్దా తేడాలేకుండా ఒకరికొకరు ఆలింగనం మిగతా 2లో..



## రైతులను మోసం చేస్తే సహించేది లేదు

- ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉంది.. 'ఎక్స్'లో సీఎం రేవంత్
- అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై ధరలు తగ్గిస్తే ఊరుకోబోమని హెచ్చరిక

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్:**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులను ఎవరు మోసం చేసేందుకు ప్రయత్నించినా చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ధాన్యం కొనుగోళ్లలో విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. జనగామ మిగతా 2లో..



## తెలంగాణలో హిందూ వ్యతిరేక ప్రచారం

- కాంగ్రెస్, ఎంఐఎంల కుట్రలు
- మండిపడ్డ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి

వివరాలు 02లో..

## ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

### ప్రత్యేక కోర్టులో సవాల్ చేసిన కవిత

### రెగ్యులర్ కోర్టుకు వెళ్లాలని సూచన




**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ-ఏప్రిల్11:**

**ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ అరెస్టు చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పటికే ఆమెను అరెస్టు చేయగా జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. తాజాగా తాము కవితను అరెస్టు చేసినట్లు గురువారం మధ్యాహ్నం ఆమె కుటుంబ సభ్యులకు సీబీఐ అధికారులు తెలిపారు. దీంతో కవిత అరెస్టును సవాల్ చేస్తూ ఆమె తరఫు న్యాయవాది నితీష్ రాణా.. రౌస్ అవెన్యూ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. గురువారం రంజాన్ సెలవు నేపథ్యంలో ప్రత్యేక న్యాయమూర్తి మనోజ్‌కుమార్ ముందు ఈ అంశాన్ని ప్రస్తావించారు.**

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. మనీ లాండరింగ్‌కు మిగతా 2లో..






## కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

- లోక్‌సభ ఎన్నికల్లో దానికి బుద్ధి చెప్పాలి
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

వివరాలు 02లో..



## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

- మా నాయకుడు రేవంత్
- మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్య

**నేటి ఫోకస్ న్యూస్, నల్గొండ-ఏప్రిల్11:**

బీజేపీ కుల, మతాల మధ్య ఘర్షణ పెట్టి లబ్ది పొందాలని చూస్తోందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. దేశ ఐక్యతకు జరగబోయే ఎన్నికలే నిదర్శనమన్నారు. మిగతా 2లో..




## స్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

- ఉగ్రవాదం బలపడకుండా పదేళ్ళుగా కట్టడి
- రిషికేష్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

**నేటి ఫోకస్ న్యూస్, ఏప్రిల్11:**

దేశంలో బలహీన, అస్థిర ప్రభుత్వాలు ఉంటే శత్రువులకు అవకాశంగా మారుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఉగ్రవాద సామ్రాజ్యం బలపడుతోందని వివరించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని మోదీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. అలాంటి మిగతా 2లో..



## కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ

- వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌పై వేటు

**నేటి ఫోకస్ న్యూస్, న్యూఢిల్లీ:**

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజీవ్రాల్‌కు మరో ఎదురు దెబ్బ తగిలింది. కేజీ వ్యక్తిగత కార్యదర్శి బిభవ్ కుమార్‌పై మిగతా 2లో..

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం



- పూలే జయంతి సందర్భంగా స్మరించుకున్న కెసిఆర్
- తెలంగాణ భవన్‌లో నివాలి అర్పించిన కెటిఆర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్11:**

మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని త్యాగాలను, సమసమాజ కార్యాచరణను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. పదేండ్ల తమ పాలనలో సబ్బండ వర్గాల కోసం అమలు చేసిన కార్యక్రమాల వల్ల సామాజిక ప్రగతి కార్యాచరణకు దారితీసిందని గుర్తుచేసుకున్నారు. ఒకనాడు అల్ప దృష్టితో, నిర్లక్ష్య ధోరణులతో వెనుకబడిన సమాజంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యమ కాలం నుంచి రగిలిన సబ్బండ వర్గాల చైతన్యం రాష్ట్రం ప్రగతి పథంలో ముందడుగు వేసిందన్నారు. ఈ మొత్తం క్రమంలో మహాత్మా పూలే స్ఫూర్తి ఇమిడి ఉందన్నారు. తమ పదేండ్ల పాలన కాలంలో అమలైన పథకాల కార్యాచరణ బహుజన వర్గాల ఆత్మగౌరవాన్ని ద్విగుణీకృతం మిగతా 2లో..

# కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది

**నేటి ఫోకస్ న్యూస్, సిద్దిపేట-ఏప్రిల్11:**

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి గట్టిగా బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. కరువు తెచ్చిందని విమర్శించారు. తెలంగాణలో లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ అయినా రైతులు ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలి... రుణామాఫీ కానివారు బీఆర్ఎస్‌కి ఓటు వేయాలని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ఓట్ల కోసం వచ్చే ఆ పార్టీ నేతలను మహిళలు చీపురు కట్టలతో తరమాలాని వార్నిగ్ ఇచ్చారు. గురువారం నాడు చిన్నకోడూరు మండలం పెద్ద కోడూర్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్ రావు, మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి, జెడ్పీ చైర్మన్ రోజా శర్మ పాల్గొన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో నిర్లక్ష్యం వహించొద్దు.. సీఎం రేవంత్ కీలక ఆదేశాలు ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో వెంకట్ రాంరెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రులు కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య హయాంలో 6 గంటలు మాత్రమే కరెంట్ వచ్చేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 24 గంటల కరెంట్, సాగునీరు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌కి లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేస్తే మన కంటిని మనం పొడుచుకున్నట్లేనని ఎద్దేవా చేశారు. సిద్దిపేట అభివృద్ధిని ఓర్వని బీజేపీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకి ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. గతంలో దుబ్బాక ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్ రావు ఏ ఒక్క హామీని ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. అందుకే మొన్నటి అసెంబ్లీ ఆయనను దుబ్బాక ప్రజలు ఘోరంగా ఓడించారని అన్నారు. 10 ఏళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం పెరిగిందని.. పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు పెరిగాయని మండిపడ్డారు. బీజేపీ నల్ల చట్టలు తెచ్చి 700మంది రైతులను పొట్టన పెట్టుకుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఢిల్లీకి గులాం గిరి చేస్తే, గులాబీ జెండా పట్టుకున్నోళ్లు జై తెలంగాణ అని నినదిస్తారని హరీశ్‌రావు అన్నారు. తాను కలెక్టర్‌గా ఉన్న సమయంలో మెదక్ ఉమ్మడి జిల్లాను ఎంతో అభివృద్ధి చేశానని మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్ రాంరెడ్డి తెలిపారు. ప్రజల ఆదరణతో తాను ఎంపీగా పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నానని చెప్పారు. తాను అంచెలంచెలుగా కలెక్టర్ వరకు ఎదిగానని అన్నారు. తాను ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద బలహీన వర్గాలకు సహాయం అందిస్తానని వెంకట్ రాంరెడ్డి హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్‌లో ఏక్‌నాథ్ షిండేలు లేరు

(మొదటి పేజీ తరువాయి..)

రేవంత్ రెడ్డి 10 ఏళ్ల పాటు సీఎంగా ఉంటారన్నారు. కాంగ్రెస్ 10 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో ఏకనాథ్ షిండేలు లేరన్నారు. అలాగే తమ పార్టీలో గ్రూపులు లేవని కోమటిరెడ్డి అన్నారు.నల్గొండలో ఈద్గా వద్ద సీనియర్ నేత జానారెడ్డితో కలిసి ముస్లింలకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సీఎం పదవిపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందరం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తున్నామని తెలిపారు. ఏకనాథ్ షిండేను సృష్టించిందే బీజేపీ అని కోమటిరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, మహేశ్వర్ రెడ్డిలు నోరు అదుపులో పెట్టుకుంటే బాగుంటుందన్నారు. పనికి రాని మాటలు, చిట్‌చాట్‌లు బంద్ చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుచుకుంటుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు గెలుచుకుంటే తాను దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. మా పార్టీ అంతర్గత విషయాల్లో మహేశ్వర్ రెడ్డి జోక్యం చేసుకోవద్దని కోమటిరెడ్డి వెంకటరెడ్డి హితవు పలికారు.

## రైతులను మోసం చేస్తే సహించేది లేదు

(మొదటి పేజీ తరువాయి..)

మార్కెట్ యార్డులో రైతుల ఆందోళన అంశంపై సీఎం 'ఎక్స్' వేదికగా స్పందించారు. వ్యవసాయ మార్కెట్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతుల కష్టాన్ని ఎవరైనా మార్కెట్ కమిటీ అధికారులు వ్యాపారులతో కుమ్మక్కై తక్కువ చేసే ప్రయత్నం చేస్తే సహించేది లేదు. జనగామ వ్యవసాయ మార్కెట్లో జరిగిన ఘటనపై సకాలంలో స్పందించి రైతులను మోసం చేయడానికి ప్రయత్నించిన నలుగురు ట్రేడర్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని ఆదేశించాం. నిర్లక్ష్యంగా వ్యవహరించిన మార్కెట్ కార్యదర్శిని సస్పెండ్ చేయాలని ఆదేశించిన అద నపు కలెక్టర్ రోహిత్ సింగ్‌కు నా అభినందనలు. అధికారులందరూ ధాన్యం కొనుగోళ్లలో అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ అయి ధాన్యానికి తక్కువ ధర చెల్లిస్తున్నారంటూ రైతులు బుధవారం ఆందోళన చేసిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్.. మార్కెట్ కార్యదర్శి భాస్క ర్‌ను సస్పెండ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వివరణ తీసుకున్నాక కార్యదర్శిపై చర్యలు చేపడతామన్నారు. మరోవైపు జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ నరేంద్ర ఫిర్యాదు మేరకు ముగ్గురు ట్రేడర్లపై కేసు నమోదు చేసినట్టు సీఐ రఘు పతిరెడ్డి తెలిపారు. ప్రైవేటు మార్కెట్‌లో ధాన్యానికి రూ.1,800కన్నా ఎక్కువ ధర ఇవ్వాలని అధికారులు ఆదేశించినా.. వ్యాపారులు కేవలం రూ.30 పెంచి కొనుగోలు చేస్తున్నట్టు రైతులు ఆరోపించారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం వ్యవసాయ మార్కెట్‌లో పర్యటించారు. ధాన్యం ధర తగ్గించి కొనుగోలు చేస్తే ఊరు కునేది లేదన్నారు.

## కేజ్రీవాల్‌కు మరో ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి..)

వేటు పడింది. అతని నియామక ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ విజిలెన్స్ వెల్లడించింది. ఈ మేరకు బిభవ్‌ను విధుల నుంచి తొలగించింది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ మేరకు విజిలెన్స్ స్పెషల్ సెక్రటరీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో ఉన్న ఓ ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని బిభవ్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారులు తమ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అతడు కేజ్రీవాల్‌కు పర్సనల్ సెక్రటరీగా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపింది. ఈ నియామకంలో అవకతవకలు జరిగాయని గుర్తించినట్లు పేర్కొంది. పాలనా వ్యవహారాల పరంగా ఇది ఇబ్బందికర పరిణామం అని, ఎలాంటి ముందస్తు వెరిఫికేషన్ లేకుండా మంత్రుల వ్యక్తిగత సిబ్బందిని నియమించడం సరికాదని విజిలెన్స్ విభాగం తెలిపింది. బిభవ్‌పై నమోదైన అభియోగాలు తీవ్రమైనవని, వాటిపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బిభవ్ కుమార్‌ను ఈడీ అధికారులు సోమవారం విచారించిన విషయం తెలిసిందే. మనీలాండరింగ్ యాక్ట్ కింద అతడి స్టేట్‌మెంట్‌ను ఈడీ రికార్డు చేసింది. ఈడీ విచారణ అయిన మూడు రోజులకే బిభవ్‌ను విధుల నుంచి తొలగించడం గమనార్హం. బిభవ్‌పై వేటు వేడయంపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. బీజేపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. తమ పార్టీని అన్ని విధాలా దెబ్బతీసేం దుకు కుట్ర పన్నుతోందని ఆరోపించింది. తప్పుడు కేసులో సీఎం కేజ్రీవా ల్‌ను అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పుడు కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి సహా సిబ్బంది మొత్తాన్ని తొలగించే పనిలో పడ్డారని మండిపడింది.

# కవితను అరెస్ట్ చేసిన సీబీఐ

(మొదటి పేజీ తరువాయి..)

సంబంధించి ఈడీ కేసులో ఇప్పటికే ఆమె తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తాజాగా, కవితను గురువారం ఈ కేసులో సీబీఐఅరెస్ట్ చేసింది. లిక్కర్ కేసుకు సంబంధించి కవితను ప్రశ్నించేందుకు సీబీఐ అధికారులు కోర్టును ఆశ్రయించగా.. న్యాయస్థానం అందుకు అనుమతి ఇచ్చింది. దీంతో ఈ నెల 6న కేంద్ర దర్యాప్తు సంస్థ ఆమెను ప్రశ్నించింది. ఇదే కేసులో గతంలో ఆమెను సీబీఐ ప్రశ్నించింది. తాజాగా, కవితను కస్టడీలోకి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. లిక్కర్ స్కాం కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ తో కలిసి ఆమె కుట్రలు పన్నారని సీబీఐ ఆరోపించింది. ఈ క్రమంలో కవితను జ్యుడీషియల్ కస్టడీ నుంచి సీబీఐ హెడ్ క్వార్టర్స్ కు తరలించనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్



పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుండగా.. తాజాగా సీబీఐ కస్టడీలోకి తీసుకోవడం సంచలనంగా మారింది. లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితన మార్చి 15న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఆ తర్వాత ఆమెను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా.. కోర్టు మార్చి 26 వరకూ ఈడీ కస్టడీకి అప్పగించింది. అనంతరం కస్టడీ గడువు ముగియడంతో కోర్టు కవితకు జ్యుడీషియల్ కస్టడీ విధించింది. దీంతో ఆమెను తీహార్ జైలుకు తరలించారు. రెండు రోజుల క్రితం మళ్లీ కోర్టులో హాజరు పరచగా.. ఆమె జ్యుడీషియల్ కస్టడీని మరో 14 రోజులు పొడిగించింది. దీంతో ఆమె ఈ నెల 23 వరకూ తీహార్ జైలులోనే ఉండనున్నారు. మరోవైపు, కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈ నెల 16న విచారణ జరగనుంది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో రోజుకో కీలక పరిణామం చోటు చేసుకుంటోంది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత దాఖలు చేసిన పిటిషన్ ను రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 8న కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. అనంతరం ఈ నెల 8న దీనిపై తీర్పు వెలువరించింది. ఇక, ఈ కేసుకు సంబంధించి సీబీఐ అధికారులు కవితను గతంలోనే హైదరాబాద్ లో విచారించారు. ఈడీ కేసులో తీహార్ జైలులో ఉన్న అనంతరం ఆమెను కోర్టు అనుమతితో ఈ నెల 6న ప్రశ్నించారు. తాజాగా, ఆమెను తీహార్ జైలు నుంతి తమ కస్టడీలోకి తీసుకున్నారు.

## తెలంగాణలో హిందూ వ్యతిరేక ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-ఏప్రిల్11:**

కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు కుమక్కు రాజకీయాలు చేస్తున్నాయని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఆరోపించారు. అధికార పార్టీకి అండగా ఉండడం ఎంఐఎంకు అలవాటేనని అన్నారు. గత చరిత్ర తీసుకుంటే ఇది తెలుస్తుందన్నారు. ఎవరు అధికారంలో ఉన్నా ఎంఐఎం అటువైపే ఉంటుందని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన నేతలు ఆ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ తీసుకు వస్తానన్నా మార్పు ఏమైందని ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో మార్పు రాలేదు.. కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో మార్పు వచ్చిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మతాన్ని అడ్డం పెట్టుకొని ఎంఐఎం రాజకీయాలు చేస్తుందంటూ మండిపడ్డారు. తెలంగాణలో హిందూ వ్యతిరేక ద్వేషాన్ని రగిలిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎంలు హైదరాబాద్ అభివృద్ధిని గాలికొదిలేశాయని చెప్పారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కొత్త నాటకానికి తెర తీశాయన్నారు. ఓట్లు కోసం కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ ఎంతకైనా దిగజారతాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. అలాగే తెలంగాణ బీజేపీ భారీగా లోక్‌సభ స్థానాలు గెలుచుకొంటుందని ఇప్పటికే ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు.అదీకాక ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. మరోవైపు ఇదే ఎన్నికల్లో తమ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. అలాంటి వేళ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో ఏ పార్టీకి ప్రజలు ఓటు వేసి అత్యధిక స్థానాలు కట్టబెడతారనే అంశం చిక్కపట్టకుండా ఉందనే ఓ చర్చ సైతం పొలిటికల్ సర్కిల్‌లో సాగుతోంది.

## స్థిర ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

(మొదటి పేజీ తరువాయి..)

పరిస్థితి ఉండొద్దని పేర్కొన్నారు. గత యూపీఏ హయాంలో నెలకొన్న పరిస్థితులను గురించి మాట్లాడారు. తమ ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పేకలిస్తోందని స్పష్టం చేశారు. ఇంట్లో ఉన్న ఉగ్రవాదులను కూడా భద్రతా దళాలు హతమార్చాయని వివరించారు. ప్రధాని మోదీ గురువారం నాడు రిషికేష్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆరు దశాబ్దాల తర్వాత జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు చేశామని ప్రధాని మోదీ వివరించారు. ట్రిపుల్ తలాక్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. లోక్ సభ స్థానాలు, అసెంబ్లీ స్థానాల్లో మహిళ నేతలకు రిజర్వేషన్ కల్పించామని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగితే వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమల్లోకి వచ్చేది కాదని వివరించారు. మాజీ సైనిక ఉద్యోగులకు రూ.500 కోట్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటన చేసింది. తమ ప్రభుత్వం ఇప్పటికే రూ.1 లక్ష కోట్లను సైనికుల ఖాతాల్లో జమ చేసిందని మోదీ వివరించారు. ఉత్తరాఖండ్‌కు చెందిన 3500 మంది మాజీ సైనిక ఉద్యోగ కుటుంబాలు ఉన్నాయని వివరించారు. సైనికులకు బు÷-లలెట్ ప్రూఫ్ జాకెట్లను అందజేశామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అత్యాధునికి రైఫిళ్లను సమకూర్చామని ప్రకటించారు. ÷టైర్గ్లలట్స్ అందజేశామని ప్రధాని మోదీ వెల్లడించారు. తమ హయాంలో జాతీయ రహదారుల అభివృద్ధి చేశామని, టన్నెల్స్ మెరుగుపరిచామని పేర్కొన్నారు.





## పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సబ్బండవర్గాలకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి..)

చేసిందని తెలిపారు. అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. అదే స్ఫూర్తి, కార్యాచరణ కొనసాగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో బహుజనులు సమానత్వం సాధించేలా కృషి చేయడమే ఫూలేకు ఘన నివాళి అన్నారు. కాలంతో సంబంధం లేకుండా చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి ఫూలే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కులవివక్ష, అసమానతలపై ఆనాడే ఫూలే పోరాడారని చెప్పారు. విద్యతోనే సమానత్వం వస్తుందని, సావిత్రిబాయితో కలిసి అందరికి విద్య అందించేందుకు కృషి చేశారని తెలిపారు. తెలంగాణలో భవన్‌లో మహాత్మా జ్యోతిరావ్ ఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మధసూదన్ చారి, కర్నెప్రభాకర్, పొన్నాల లక్ష్మయ్యతో కలిసి ఫూలేకు కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటుచేసి నాణ్యమైన విద్య అందించామన్నారు.గురుకులాల్లో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష 25 వేలు ఖర్చుచేశామని తెలిపారు. జ్యోతిబా ఫూలే స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం కొనసాగిందని చెప్పారు. ప్రతి పాఠశాలను ఇంటర్మీడియట్ కాలేజీకి అప్‌గ్రేట్ చేశామని, బీసీ విద్యార్థుల కోసం 33 డిగ్రీ రెసిడెన్షియల్ కాలేజీలు ఏర్పాటు చేశామన్నారు. విదేశాల్లో చదువుకునే వారికి రూ.20 లక్షల చొప్పున స్కాలర్‌షిప్ ఇచ్చామన్నారు. ఈ విషయంలో దళిత, గిరిజన, బహుజన, అగ్రవర్ణ పేదలనే వివక్ష చూడలేదని చెప్పారు. టాటాలు, బిర్లాలు మాత్రమే ముఖ్యంకాదని, తాతలనాటి కులవృత్తులు కూడా అంతే ముఖ్యమని ఆచరణాత్మకంగా వాటికి ఒక్క రూపును, గౌరవాన్ని అందించామన్నారు. దేశమంతా స్కిల్ డెవలప్మెంట్ గురించి మాట్లాడుతున్నప్పుడు.. శతాబ్దాలుగా అందుబాటులో ఉన్న బహుజన వర్గాల నైపుణ్యం గురించి మాట్లాడిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అని గుర్తుచేశారు. అగ్గిపెటెలో పట్టిన చీర నేసే నేతన్న నైపుణ్యాన్ని తిరిగి గుర్తించామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఉన్న అద్భుతమైన నైపుణ్యాన్ని కాపాడి వాటికి భద్రత ఇచ్చి వారికోసం అనేక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు. యాదవులు, ముదిరాజులు తమ వృత్తి నైపుణ్యం ద్వారా దేశంలోనే రాష్ట్రాన్ని తమ రంగాల్లో అగ్రగామిగా నిలిపారని చెప్పారు. అదేవిధంగా ఒకప్పుడు ఊపిరి తీసుకునే నేతన్నలను ఈరోజు ఊపిరి పీల్చుకునే విధంగా తయారు చేశామన్నారు. కేసీఆర్ పథకాలతో నేత కార్మికులు నిలబడ్డారని, గీత కార్మికులకు సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేశారని తెలిపారు. ఎంబీసీల కోసం వెయ్యి కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. దళితబంధు, బీసీ బంధు, రైతుబంధు లాంటి పథకాలు ఆయా వర్గాల దశ మార్చాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధికంగా బడుగు బలహీన వర్గాలకు సీట్లు ఇచ్చిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. అదేవిధంగా పార్లమెంట్ జనరల్ సీట్లలో సగం బీసీలకే ఇచ్చారని తెలిపారు. తద్వారా బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకున్నారని చెప్పారు. కేవలం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల కోసమే కాకుండా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయ అవకాశాల కోసం కూడా పాటుపడుతున్న పార్టీ తమదని చెప్పారు. బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎన్నికల ముందు బీసీలను ఓటు బ్యాంకుగా చూసి, వారి నుంచి ఓట్లు దండుకునేందుకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాత్మ ఫూలే పేరుతో రూ.20 వేల కోట్లతో బీసీ సబ్ ఎ÷-లాన్ పెడతామన్నారని, అయితే ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని చెప్పారు. రానున్న బ్జడెట్‌లో రూ.20 వేల కోట్లు బీసీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఓబీసీలకు ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని చెప్పారని, ఆ మాటను నిలుపుకోవాన్నారు. బీసీలకు అంతర్జాతీయ స్థాయి గురుకులాలు పెడతామ న్నారని, మండలానికి ఒకటి చొప్పున వెంటనే ప్రారంభించాలన్నారు. రాబోయే మూడేండ్లలో ద్విశతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మహాత్మ జ్యోతిబాపూలే సమున్నత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అసెంబ్లీలో జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తమ నాయకురాలు కవిత డిమాండ్ చేశారని గుర్తుచేశారు. బీసీల విషయంలో కేవలం మాటలకే పరిమితం కాకుండా ఇచ్చిన హామీలని ఆచరణలో పెట్టాలని కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.

## దేశవ్యాప్తంగా ఘనంగా ఈద్ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లింల ప్రార్థనలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా స్థానిక పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే రంజాన్ పండుగ వేడుకలు భాగ్యనగరంలో ఘనంగా నిర్వహించు కున్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని చార్మినార్ మక్కా మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ నేపథ్యంలో ఎలాంటి ఆటంకాలు జరుగకుండా చార్మినార్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్ట భద్రతా చర్యలు ఏర్పాటు చేశారు. చార్మినార్ వద్ద 200 మంది లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్ పోలీసులు భద్రతా విధుల్లో ఉన్నారు. చార్మినార్ పరిసరాలో ట్రాఫిక్ ఆంక్షలు, పలు ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. అటు మిరాలం ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేపట్టారు. పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి మిరాలం ఈద్గా కు చేరుకుని.. అక్కడి భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. 10:30 గంటలకు ప్రార్థనలు ముగియనున్నాయి. బాంబ్ అండ్ డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో పలు చోట్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ముస్లిం సోదరుల ప్రార్థనల నేపథ్యంలో మిరాలంమండి ఈద్గా, మాసబ్‌ట్యాంక్ హాకీ గ్రౌండ్ పరిసరాల్లో ఉదయం 8 గంటల నుంచి 11:30 ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. పురానాపూల్, కామాటిపురా, కిషన్‌బాగ్ వైపు నుంచి ఈద్గా వైపునకు వచ్చే వాహనాలను బహదూర్‌పురా క్రాస్‌రోడ్స్ వరకే అనుమతి ఇచ్చారు. ప్రార్థనలకు వచ్చే వారి వాహనాలను జూపార్క్ ఓపెన్ ప్లేస్‌లో పార్కింగ్ చేసుకోవాలని పోలీసులు సూచించారు. శివరాంపల్లి, దానమ్మహట్స్ వైపునకు వచ్చే వాహనాలను దానమ్మహట్స్ క్రాస్‌రోడ్స్ వైపు వరకే వాహనాలకు అనుమతి ఇచ్చారు. వీరికి మోడరన్ సా మిల్, మీరాలం ఫిల్టర్ బెడ్, సూఫీ కార్స్ వద్ద పార్కింగ్ స్థలం కేటాయించారు. కాలాపత్తర్ వైపు నుంచి వచ్చే వాహనాలను మోచీ కాలనీ, బహదూర్‌పురా, శంషీర్‌గంజ్, నవాబ్ సాహెబ్‌కుంట వైపుకు మళ్లించనున్నారు. ప్రార్థనలకు వచ్చే వారికి భయ్యా పార్కింగ్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకులో స్థలం కేటాయించారు. పురానాపూల్ నుంచి బహదూర్‌పురా వైపునకు వెళ్లే బస్సులను జియాగూడ వైపునకు మళ్లిస్తూ పోలీసులు ఆంక్షలు విధించారు.



## కామెడీ, హర్రర్ థ్రిల్లర్‌గా సాగిన

# గీతాంజలి మళ్లీ వచ్చింది..



**అంజలి సినీ కెరీర్‌లో** దక్కిన భారీ విజయాల్లో 'గీతాంజలి' ఒకటి. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ సినిమా అప్పట్లో సినీ ప్రియుల్ని బాగా ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొన సాగింపుగా 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సిద్ధమైంది. 'గీతాంజలి' సినిమా తీసి తొలి ప్రయత్నంలోనే దర్శకుడిగా సత్తా చాటిన శ్రీను అలియాస్ శ్రీనివాస్ (శ్రీనివాస్ రెడ్డి) ఆ తర్వాత హ్యాట్రిక్ ఫ్లాప్‌లు ఇస్తాడు. ఫలితంగా చేతిలో అవకాశాలు లేక ఆర్థిక సమస్యల్లో చిక్కుకుంటాడు. ఈ క్రమంలోనే పొట్ట కూటి కోసం వైజాగ్‌లో ఉంటున్న తన మిత్రుడు అయాన్ (సత్య)ను హీరో చేస్తానని చెప్పి మోసం చేస్తూ ఉంటా డు. ఒకరోజు హైదరాబాద్ వచ్చిన అయాన్.. తాను మోసపోయానని అర్థమై శ్రీను పరిస్థితి చూసి ఏమీ చేయలేకపోతాడు. అప్పుడే అయాన్, శ్రీనులతో పాటు తన సహ రచయితలు ఆరుద్ర (షకలక శంకర్), ఆత్రేయ (సత్యం రాజేష్) గ్యాంగ్ ఓ ఆలోచన చేస్తారు. ఇండస్ట్రీకి దూరంగా వెళ్లిపో వాలని నిర్ణయం తీసుకుంటారు. సరిగ్గా అప్పుడే ఊటీలో ఉండే విష్ణు రిసార్ట్ యజమాని విష్ణు (రాహుల్ మాధవ్) మేనేజర్ నుంచి శ్రీనుకు ఓ ఫోన్ వస్తుంది. తనతో ఓ హారర్ థ్రిల్లర్ సినిమా నిర్మిస్తానని చెప్పి.. ఓ కథను శ్రీను గ్యాంగ్ చేతిలో పెడతాడు. కాక పోతే ఆ కథను తాను కొన్న సంగీత్ మహల్‌లోనే చిత్రీకరించాలని షరతు పెడతాడు. ఆ కథ కోసం నాయికగా అంజలి (అంజలి)ని తీసుకోమని సూచి స్తాడు. వాళ్లంతా విష్ణు మాట ప్రకారమే సినిమాని ఆ మహల్‌లోనే తీసేందుకు సిద్ధమై అక్కడ అడుగు పెడతారు. మరి ఆ మహల్‌లోకి అడుగు పెట్టిన అంజ లి, శ్రీను గ్యాంగ్‌కు ఎలాంటి అనుభవా లు ఎదురయ్యాయి? విష్ణు తన సినిమా ని ఆ మహల్‌లోనే చిత్రీకరించాలని ఎందుకు పట్టుబట్టాడు? తన చిత్రాన్ని అంజలి, శ్రీనుల చేతుల్లోనే ఎందుకు పెట్టాడు? వీళ్ల కోసం గీతాంజలి ఆత్మ మళ్లీ ఎందుకు తిరిగొచ్చింది? అన్నది మిగతా కథ. 'గీతాంజలి' చిత్ర విజయా నికి ప్రధాన కారణం అందులోని భయం.. వినోదంతో పాటు చక్కటి ఎమోషన్సే. అయితే 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' విషయానికొస్తే.. కథలో బల మైన ఎమోషన్స్ ఎక్కడా కనిపించవు. పూర్తిగా వినోదాన్ని.. కొంత వరకు హారర్ ఎలిమెంట్స్‌ను నమ్ముకొని చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. ఇది ప్రేక్షకు ల్ని అక్కడక్కడా భయపెడుతూనే ఆద్యం తం కడుపుబ్బా నవ్వించింది. నిజానికి ఇలా నవ్విస్తూ ఏ కథ చెప్పినా ప్రేక్షకులు లాజి క్కులు పట్టించుకో కుండా దాన్ని ఆస్వాదించే ప్రయత్నం చేస్తుంటారు. అదే ఈ చిత్ర విషయం లోనూ మరోసారి నిరూపితమవుతుంది. ఈ సీక్వెల్ కథ తొలి భాగంతో ముడి పడి ఉన్నప్పటికీ.. ఆ సినిమా చూడని వాళ్లకు సైతం తేలికగా అర్థమయ్యేలాగే ఉంటుంది. శ్రీను గ్యాంగ్‌కు విష్ణు సినిమా అవకాశం ఇవ్వడం.. దాని కోసం వాళ్ల బృందంతో తను ఊటీకి వెళ్లడంతోనే అసలు కథ మొదలవుతుం ది. ఇక ఆ తర్వాత వచ్చే సంగీత మహ ల్ ఎపిసోడ్ కథను హారర్ కోణంలోకి తీసుకెళ్తుంది. ఆ మహల్ చరిత్ర... అందులోని నటరాజశాస్త్రి కుటుంబ నేపథ్యం.. వాళ్లు దెయ్యాలుగా మారిన తీరు.. ఆ తర్వాత ఆ మహల్‌లో జరిగే ప్రేమజంటల హత్యలు.. అన్నీ థ్రిల్లింగ్ గా అనిపిస్తాయి. దీంతో ఆ దెయ్యాల కొంపలో శ్రీను, అంజలి గ్యాంగ్ సిని మా చిత్రీకరణ ఎలా జరుపుతారా? అన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలవుతుంది. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై ఆసక్తిరేకెత్తించేలా ఉం టాయి. నిజమైన దెయ్యాల్ని జూనియర్ ఆర్టిస్ట్‌లని శ్రీను అందర్నీ నమ్మించడం.. వాళ్లని మలయాళీ మెథడ్ ఆర్టిస్ట్‌లుగా భావించి అంజలి, అయాన్, కెమెరామెన్ కిల్లర్ నాని (సునీల్) వారితో వ్యవహ రించే తీరు కడుపుబ్బా నవ్విస్తుంది. ముఖ్యంగా తన గదిలో ఉన్న ఆడ దెయ్యానికి ఎన్ని రకాలుగా ఏడవా ల్సి ఉన్నది సత్య చేసి చూపించిన తీరు హిలేరియస్‌గా పేలింది. అలాగే కిల్లర్ నానిగా దెయ్యం నటరాజ శాస్త్రితో సునీ ల్ చేసే హంగామా కూడా బాగా నవ్వు లు పూయిస్తుంది. క్లైమాక్స్ ముందు వరకు వీరి సినిమా చిత్రీకరణ సందడి తోనే కథనమంతా సరదా సరదాగా సాగిపోతుంది. అంతా తమ తమ పాత్ర లకు న్యాయం చేశారు. ఇక అయాన్‌గా సత్య.. సినిమాటోగ్రాఫర్ నానిగా సునీ ల్ కడుపుబ్బా నవ్వించారు.వీరి పాత్రలు సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తా యి. ముఖ్యంగా ఇంటర్వెల్ తర్వాత సత్య మరింత చెలరేగిపోయాడు. దెయ్యాలుగా రవిశంకర్, ప్రియ ఓవైపు భయపెడుతూనే.. మరోవైపు నవ్విం చారు. ప్రతి నాయకుడిగా విష్ణు పాత్ర లో కనిపించిన రాహుల్ మాధవ్ నటన ఆకట్టుకుం టుంది. కోన వెంకట్ రాసు కున్న కథలో పెద్దగా మలుపులు, మెరు పులు లేవు. కాకపోతే దాన్ని వినోద భరితంగా తెరపై చూపించిన తీరు.. ట్రెండ్‌కు తగ్గట్లుగా రాసిన సంభాషణలు సినిమాకి కొత్తదనాన్ని అందించాయి.




# పుష్ప-2 కోసం నిర్విరామ కృషి

## సమయానికి విడుదల చేసేలా టార్గెట్





ఆగస్ట్ 15న 'పుష్ప-2' చిత్రం విడుదల పక్కా అని తేదీ ప్రకటించినప్పటికీ ఇంకా విడుదల అనుమానమే అంటూ నెట్టింట వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఎన్ని గాసిప్‌లు వచ్చినా సుకుమార్ మాత్రం ఆయన పనిలో ఆయన బిజీగా గడుపుతున్నారు. కారణం ఆగస్ట్ 15న సినిమాను ఎట్టి పరిస్థితుల్లో విడుదల చేయాలి. అదే ఆయన ముందున్న టార్గెట్. దాని కోసం రాత్రింబవళ్లు కష్టపడి పని చేస్తున్నారు. 'పుష్ప 2' ఆగస్టు 15న రాదని, ఆలస్యం అవుతుందని రకరకాల రూమర్లు వస్తున్నా అవేం పట్టించుకోకుండా ముందుకు పోతున్నారు లెక్కల మాస్టారు. పోస్టర్‌లోనూ, టీజర్‌లోనూ ఆగస్టు 15నే వస్తున్నాం అని కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు. ఇచ్చిన మాటకు, అనుకున్న టైమ్‌కి తెరపై బొమ్మ పడాలని నిద్ర లేని రాత్రులు గడుపుతున్నాడు. 'పుష్ప-2' టీమ్ ఎంత కష్టపడుతోందంటే, ఒకటి కాదు, రెండు కాదు, మూడు టీమ్ లుఈ సినిమా కోసం పని చేస్తున్నాయి. పుష్ప ఫైట్, సాంగ్, ప్యాచ్ వర్క్ ఒకేసారి చిత్రీకరణ జరుగుతున్నాయి. మూడు చోట్ల, మూడు టీమ్‌లతో ఒకే రోజు షూటింగ్ జరిగిన సందర్భాలు ఉన్నాయి. గత నెల రష్మిక యాగంటిలో చిత్రీకరణ చేస్తే, అదే రోజున రామోజీ ఫిల్మ్‌సిటీలో యాక్షన సీక్వెన్స్ జరిగాయి. ఎడిటింగ్ వర్క్ కూడా మూడు భాగాలుగా మూడు చోట్ల జరుగుతుందని తెలిసింది. మూడు చోట్లా.. సుకుమార్ అన్ని వ్యవహారాల్నీ కంట్రోల్ చేస్తున్నాడు. పగలు లేదు, రాత్రి లేదు. వర్క్ జరుగుతూనే ఉంది. సుకుమార్ కేవలం మూడు గంటలపాటే నిద్రపోతున్నారని చిత్ర బృందం చెబుతోంది. జూన్ చివరి వారంలో షూటింగ్ పూర్తి చేస్తే జులై మొత్తం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ చేసుకోవొచ్చు. ఆగస్టులో ప్రమోషన్లకు తిరిగే ఛాన్స్ ఉంది. 'పుష్ప' చిత్రానికి కూడా ఇలాగే జరిగింది. చివరి నిమిషం వరకూ పనులు జరుగుతున్నాయి. అందుకే ప్రమోషన్లకు పెద్దగా సమయం దొరకలేదు. అయితే ఈసారి అలా జరగకుండా జాగ్రత్త తీసుకునే ప్రయత్నంలో ఉన్నారు సుక్కూ. అల్లు అర్జున్, రష్మిక జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో ఫవాద్ ఫాజిల్, సునీల్, రావు రమేశ, అనసుయా, సునీల్ కీలక పాత్రధారులు. మైత్రీమూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.



# నాని సరసన భాగ్యశ్రీ భోర్సే..





ప్రస్తుతం టాలీవుడ్‌లో మోస్ట్ సక్సెస్‌ఫుల్ టాలీవుడ్ హీరో ఎవరంటే ఫస్ట్ గుర్తొచ్చే పేరు నేచురల్ స్టార్ నాని. గతేడాది దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న నాని.. ఇటీవలే హాయ్ నాన్న లాంటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో మరో హిట్ అందుకున్నాడు. ఇక ఈ సినిమా అనంతరం నాని వివేక్ ఆత్రేయతో సరిపోదా శనివారం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రస్తుతం షూటింగ్‌లో ఉండగానే నాని మరో స్టార్ దర్శకుడితో సినిమా ప్లాన్ చేసినట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఓజీ దర్శకుడు సుజీత్‌తో తన తదుపరి సినిమాను చేయనున్నాడు నాని. ఈ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో నాని సరసన టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ భాగ్యశ్రీ భోర్సే నటించబోతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై భాగ్యశ్రీ భోర్సేతో సంప్రదింపులు జరపగా.. ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. భాగ్యశ్రీ భోర్సే ప్రస్తుతం రవితేజ హీరోగా వస్తున్న మిస్టర్ బచ్చన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాకు హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. మరోవైపు విజయ దేవరకొండ ? జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబోలో వస్తున్న మూవీలో కూడా భాగ్యశ్రీ భోర్సే ఎంపికయినట్లు సమాచారం. కాగా ఈ రెండు ప్రాజెక్ట్‌లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# విజయ్ లేటెస్ట్ చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్‌టైమ్'

**కోలీవుడ్ స్టార్ హీరో దళపతి** విజయ్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్'. ఈ సినిమాకు వెంకట్ ప్రభు దర్శకత్వం వహిస్తుండగా.. ప్రశాంత్, ప్రభుదేవా, స్నేహ, లైలా, యోగిబాబు మిక్ మోహన్, జయరాం, కన్నడ స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఇదిలావుంటే రంజాన్ కానుకగా విజయ్ అభిమానులకు గుడ్ న్యూస్ అందించారు మేకర్స్. తాజాగా ఈ సినిమా విడుదల తేదీ ఫిక్స్ చేసుకుంది. ఈ సినిమాను సెప్టెంబర్ 05న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయనున్నట్లు విజయ్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు. ఏజీఎస్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ రష్యాలో జరుపుకుంటుంది. రష్యాలో విజయపై యాక్షన్ సీన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ వెల్లడించారు.